## పెండింగ్ భూసేకరణ పూర్తి చేయాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, మే21: జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కింద చేపట్టాల్సిన పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి, మంథని డివిజన్‌కు సంబంధించి జాతీయ రహదారి నిర్మాణం, సింగరేణికి సంబంధించి ఆర్జీ 1, 2, 3 లలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, హనుమానాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారి శ్రీనివాస్, సింగరేణి అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 24న మండల సర్వసభ్య సమావేశం

కమాన్‌పూర్, మే 21: ఈ నెల 24న కమాన్‌పూర్ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఉంటుందని ఎంపీవో శేషయ్య సూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రాచకొండ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యక్రమాలతో పాటు ఎంపీపీ అనుమతితో ఇతరత్రా అంశాలపై సమీక్ష ఉంటుందని వివరించారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉదయం 11 గంటలకు సర్వ సభ్య సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, మే 21: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువజాము నుంచే కొత్త పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఏఈవో వైరాగ్యం ఏర్పాట్లు చేశారు. ఆలయ పర్యవేక్షకుడు సునీల్, ఇన్‌స్పెక్టర్లు జెమిని శ్రీనివాస్, సంపత్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

తిలక్‌నగర్ ఏరియాలో వాల్వ్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

వాల్వ్‌కు తాపీగా మరమ్మతు చేస్తున్న సిబ్బంది

# తాగునీటికి తరచూ ఆటంకాలే

- వాల్వ్ చెడిపాయె.. నీటి సరఫరా ఆగిపాయె
- ప్రణాళిక లోపం... ప్రజలకు శాపం
- బల్దియాలో తాగునీటికి అవస్థలు

ఆర్వో ప్లాంట్ వద్ద నీటిని ప్రజలు

కోల్‌సిటీ, మే 21: చిన్నపాటి సాంకేతిక లోపానికి కూడా తాగునీటి సరఫరా నిలిచిపోతున్నది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి సరఫరా చేసే మంచినీటి పైపులైన్ల ఏర్పాటులో బల్దియా అధికారుల ప్రణాళిక లోపం ప్రజలకు శాపంగా పరిణమించింది. పర్యవసానంగా తరచూ తాగునీటి సరఫరాలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. మంగళవారం నగరంలోని 44వ డివిజన్‌లో వాల్వ్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఆ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఓ వైపు గోదావరి నదిలో పూర్తిగా నీటి నిల్వలు తగ్గుముఖం పట్టడం, మరోవైపు ఎండల ప్రభావంతో ప్రజలు తాగునీటికి అరిగోస పడుతున్నారు. కొన్ని డివిజన్లలో రెండు రోజులకోసారి తాగునీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం 44వ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్, తిలక్‌నగర్ ఏరియాలో తాగునీరు సరఫరా అయ్యింది. సోమవారం మధ్యాహ్నం తాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా, పైపులైన్ వాల్వ్ చెడిపోవడంతో నీటి సరఫరా నిలిపివేశారు. ప్రత్యామ్నాయ చర్యలు కూడా చేపట్టకుండా చేతులెత్తేయడంతో ఆ డివిజన్ ప్రజలు తాగునీటికి పడరాని పాట్లు పడ్డారు. తరచూ సాంకేతిక లోపాల నెపంతో తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వాల్వ్ చెడిపోతే కనీసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకపోవడం, పోనీ చెడిపోయిన వాల్వ్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేపట్టి యథావిధిగా తాగునీటిని సరఫరా చేయాల్సి ఉండగా ఆ దిశగా కూడా చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా పనులు చేయడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

### ప్లాంట్ నీటికి పరుగులు...

జవహర్‌నగర్ ఏరియా ప్రాంతాలకు మంగళవారం తాగునీటి సరఫరాకు ఆటంకం కలగడంతో ఆయా డివిజన్ల ప్రజలు ప్లాంటు వద్దకు పరుగులు పెట్టారు. వాల్వ్ చెడిపోయినందున బుధవారం వరకు నీటి సరఫరా ఉండదని ఆలస్యంగా తెలుసుకొన్న జవహర్‌నగర్, పరశురాంనగర్, తిలక్‌నగర్ తదితర ప్రాంతాలు తాగునీటి కోసం సమీపంలోని సింగరేణి స్టేడియం వద్ద గల ఆర్వో ప్లాంట్ వద్దకు పరుగులు తీశారు. తాగునీటి అవసరాలకు ఒడ్డెక్కుతుందనీ, కానీ ఇతర కాల కృత్యాలకు నీరు లేక చాలా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన చెందారు.

### వాల్వ్ చెడిపోవడం వల్లనే ఆటంకం..

ఆ డివిజన్లకు మిషన్ భగీరథ నీటి సరఫరా చేసే పైపులైను వాల్వ్ చెడిపోవడం వల్ల నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. వెంటనే సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులకు పురమాయించాము. పనులు పూర్తి కావడానికి ఒకరోజు పట్టే అవకాశం ఉంది. బుధవారం నాటికల్లా నీటి సరఫరా పునరుద్ధరిస్తాం.

– జమీల్, డీఈ, రామగుండం బల్దియా

### ఎల్లమ్మ బోనాలు

ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు, నాయకులు

సుల్తానాబాద్ రూరల్, మే 21: రేగడిమద్దికుంటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మబోనాల పండుగలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, బుర్ర శివకుమార్‌గౌడ్,సట్ల భూమయ్య, గట్టు శ్రీనివాస్‌గౌడ్, బుర్ర రమేష్‌గౌడ్, మార్గ సదన్, పొన్నం వెంకటేశం, బుర్ర బాలయ్య, బుర్ర కొమురయ్య,ముంజాల చందు, మల్యాల వంశీ,సట్ల అనిల్, బొంగాని కొమురయ్య, పొన్నం శ్రీనివాస్, వడ్ల కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

పూజలు చేస్తున్న పూజారి కొండపాక శ్రీకాంతాచార్యులు

పెద్దపల్లిరూరల్, మే 21: దేవునిపల్లిలోని శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో స్వామివారి జయంతిని సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తునారు. మంగళవారం ఆలయ ప్రదాన పూజారి కొండపాక శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చనలతో దంపతులతో పూజలు చేయించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### బొడ్రాయి వార్షికోత్సవం

కమాన్‌పూర్, మే 21: మండల కేంద్రం లోని అంగడి బజార్‌లో శ్రీలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి శిల విగ్రహాలు ఏర్పాటు చేసి ఏడా ది కాలం పూర్తియైన సందర్భంగా బొడ్రాయి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. బొడ్రాయి శిలలకు పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### నివాళి

యైటింక్లయిన్‌కాలనీ, మే 21 : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో మంగళ వారం నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి హాజరై రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల దామోదర్ రావు, మార్క రాజు, అనుము రాములు, చక్రపాణి, ఆకుల రాజిరెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి, మెరుగు రాజేశం, అవినాశ్, సారయ్యనాయక్, సునీత, సాంబయ్య కళావతి, ఓదేలు, రాయలింగు, కుమార్, పాషా పాల్గొన్నారు.

# దొడ్డు వడ్లకూ బోనస్ ఇవ్వాలి

- రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,మే21:రాష్ట్ర ప్రభుత్వం కేవలం సన్న వడ్లకు మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చేసిన ప్రకటనపై మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తొలి ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఆదేశాల మేరకు పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్దతు ధరతో పాటు క్వింటాలు వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్‌లో కేవలం సన్న వడ్లకు మాత్రమే రూ.500 చెల్లించాలని నిర్ణయించినట్లు చేసిన ప్రకటన రైతులను మోసం మరో సారి మోసం చేయటమేనని వారు విమర్శించారు.ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని వెనక్కి తీసుకుని సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సన్నాలతో పాటు దొడ్డు వడ్లకు కూడా బోనస్ రూ.500 ఇచ్చే వరదాకా తమ పార్టి రైతుల పక్షాన ఆందోళన చేసి అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మారం,దొంగతుర్తి ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు,దాడి సదయ్య,మండల పరిషత్ కోఫ్షన్ సభ్యుడు ఎండి రఫి, పార్టి మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ధర్మారం మాజీ సర్పంచ్ ఆవుల లత, నాయకులు పంజాల శ్రీనివాస్, సంకసాని సతీష్ రెడ్డి,భారత స్వామి,కనుకుట్ల శ్రీనివాస్ రెడ్డి,బొలిశెట్టి సుధాకర్,దేవి రాజేందర్,దేవి రాజేందర్,ఆవుల శ్రీనివాస్,ఆవుల వేణు, దాసరి స్వామి,కోమటిరెడ్డి తిరుపతి రెడ్డి,గంగాధర గంగయ్య, ఎండి అఫ్రోజ్,మానుపాటి సాగర్ తదిరులు పాల్గొన్నారు.

# సింగరేణి నీటిని తాగవద్దు

- గోదావరిని పరిశీలించిన టీబీజీకేఎస్

సింగరేణి సరఫరా చేసే నీటిని పరిశీలిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని, మే 21: గోదావరిఖనిలో సింగరేణి కార్మిక కుటుంబాలకు యాజమాన్యం సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితమని ఎవరూ తాగవద్దని టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం పేర్కొంది. గోదావరిలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన వారు యాజమాన్యం నిర్మించిన మంచినీటి బావుల పైభాగం నుంచి చుక్క నీటి ప్రవాహం లేదన్నారు. ప్రస్తుతం పారిశ్రామిక ప్రాంతం నుంచి వస్తున్న డ్రైనేజీ నీరు నీరుగా గోదావరిలో కలుస్తున్నదన్నారు. కలుషిత నీటిని పంపుల ద్వారా గంగానగర్ వద్ద సింగరేణి నిర్మించిన పిల్టర్‌బెడ్‌లోకి పంపిస్తున్నారని తెలిపారు. ఈ పిల్టర్‌బెడ్‌లో అపరిశుభ్రత లోపించిందన్నారు. పట్టణానికి 24 మిలియన్ లక్షల గ్యాలన్ల నీటి అవసరాకి తగిన ఫిల్టర్ బెడ్లు లేవన్నారు. ఫిల్టర్ బెడ్‌లో శుభ్రపరిచిన నీటితో రా వాటార్ కూడ కలిపి పంపుతున్నట్లు బృందం పేర్కొంది. కార్మిక కుటుంబాల ఆరోగ్య రిత్యా వెంటనే యాజమాన్యం స్పందించి కార్మిక వాడలకు మినరల్ వాటర్‌ను సరఫరా చేయాలని డిమాండ్ ఏశారు. లేనియేడల ప్రత్యేక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయమై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయ్యనున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ టీబీజీకేఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, చల్పూరి సతీశ్, చల్ల రవీందర్‌రెడ్డి, రోడ్డ సంపత్, ఉప్పులేటి తిరుపతి, తదితరులు ఉన్నారు.

# ముగిసిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం

సర్టిఫికెట్లు అందజేస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వాహకులు

రామగిరి, మే 21: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రికెట్ శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. ఏప్రిల్ 20న గోదావరిఖని జీఎం కాలనీలో స్టేడియంలో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఈ క్యాంపును నిర్వహించారు. నెల రోజుల పాటు పెద్దపల్లి జిల్లా పరిధిలోని సుమారు 200 మంది అండర్-14, 16,19, 23 క్రీడాకారులు క్రికెట్‌లో మెలకువలను నేర్చుకున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు ఆదేశాలతో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆగమ రావు క్యాంపు ముగింపులో పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన ఇన్‌ఛార్జి కిరణ్ కుమార్, కోచ్ సుదేశ్, జిల్లా అధ్యక్షులు ఆగమరావు అభినందించారు.

# వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

మాట్లాడుతున్న సింగరేణి అధికారులు

గోదావరిఖని, మే 21: 2029-30 ఆర్థిక సంవత్సరం లోపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా సింగరేణి ముందుకు వెళ్తున్నట్లు సింగరేణి పర్సనల్, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్, పీఅండ్‌పీ డైరెక్టర్ జీ వెంకటేశ్వర రెడ్డి, ఈఅండ్‌ఎం డైరెక్టర్ డీ సత్యనారాయణరావు తెలిపారు. మంగళవారం ఆర్జీ-1 పరిధి ఇల్లందు క్లబ్‌లో జరిగిన రానున్న ఐదేళ్లలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, విస్తరణ అంశాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వారు మాట్లాడారు.దేశ బొగ్గు అవసరాలు గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా సింగరేణి సంస్థ తనవంతు బాధ్యతగా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి ప్రణాళికలతో ఉత్పత్తి ఉత్పాదకత పెంపునకు ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధిపతులు బొగ్గు వార్షిక లక్ష్యం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10శాతం వృద్ధి సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇక్కడ ఆర్జీ-1,2,3 జీఎంలు చింతల శ్రీనివాస్, సూర్యనారాయణ, సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు, భూపాలపల్లి, బెల్లంపల్లి జీఎంలు ఎస్‌డీ హబీబ్ హుస్సేన్, డీ రవిప్రసాద్, సంజీవ రెడ్డితో పాటు రామగుండం, బెల్లంపల్లి రీజియన్‌లోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, గనుల, ప్రాజెక్టు మేనేజర్లు ఉన్నారు.

# అధీకృత డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి

దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏవో

పెద్దపల్లిరూరల్, మే 21: రైతులు ప్రస్తుతం సీజన్‌కోసం కొనుగోలు చేసే పత్తి విత్తనాలను అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి కాంతాల అలివేణి అన్నారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి మండలంతో పాటు పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల డీలర్ దుకాణాల్లో తనాఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. అడ్డదారుల్లో అగ్గువకు దొరుకుతున్నాయని ఎవరివద్దపడితే వారి వద్ద బ్లాక్‌లో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయరాదని అన్నారు. అలా ఎవరైనా వ్యాపారులు అడ్డదారుల్లో రైతులను మోసం చేస్తే వ్యవహరిస్తే తనిఖీలు చేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్టపరంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాని స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేదికపై పూర్వ విద్యార్థులు

సుల్తానాబాద్ రూరల్, మే 21: మండలంలోని రేగడి మద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయుడు, ప్రస్తుత మిర్యాగూడ ఆర్డీవో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పుట్ట సదయ్య, అనుగం వంశీ కృష్ణ, పుప్పలత, వనజ, దేవేంద్ర, కుమార్, మల్లేష్, భాస్కర్, మధు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరొకరికి గాయాలు

పాలకుర్తి, మే 21: పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జయ్యారం గ్రామానికి చెందిన జంగాశంకర్(45) అక్కడికక్కడే మృతిచెందాడు. జంగా శంకర్ తన ద్విచక్రవాహనంపై బసంత్‌నగర్ నుంచి జయ్యారం వైపు వెళ్తున్నాడు. ఎదురుగా మరో ద్విచక్రవాహనంపై పోతు నరేశ్ కొత్తపల్లి నుంచి బసంత్‌నగర్ వైపు వెళ్తున్నాడు. రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొనడంతో జంగా శంకర్ 45 అక్కడికక్కడే మృతిచెందాడు. పోతు నరేశ్‌కు తీవ్రగాయాలయ్యా యి. బసంత్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నరేశ్‌ను పెద్దపల్లి ఆసుపత్రికి, మరణించిన జంగాశంకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పంటల సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన సదస్సు

కమాన్‌పూర్, మే 21: మండల కేంద్రం లోని గుండారం రైతు వేదికలో మంగళవారం రైతులు పంటల సాగులో ఎలాంటి పద్ధతులు అవలంబించాలో తెలియజేసే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వ్యవసాయ, కృషి విజ్ఞాన శాఖ అధికారులు పాల్గొని వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో విత్తన మేళా జరుగు స్థలాల్లో లభించే నూతన వరి వంగడాల గురించి వివరించారు. అలాగే రాబోవు వర్షాకాలంలో వివిధ వరి వంగడాల నాణ్యమైన సన్నరకపు వరి విత్తనాల ప్రాముఖ్యత, వాటి కాలపరిమితి వివరాలు, యూనివర్సిటీల ద్వారా విడుదలైన అణువైన రకాల గురించి వివరించారు. వరి పంట కోత అనంతరం వరి కొయ్యలను కాల్చి వేయకుండా భూమిలో కలియదున్నడం వల్ల కలిగే లాభాలను వివరించారు. వ్యవసాయ శాఖ నుంచి అనుమతి పొందిన దుఖాణాల్లోనే రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయాలని సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను, వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పీ మురళీ, కమాన్‌పూర్, ముత్తారం, మంథని మండల వ్యవసాయ అధికారులు, సమస్త విస్తర్ణ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ సొసైటీ కార్యవర్గం

ఫర్టిలైజర్‌సిటీ, మే21 పట్టణంలోని గౌతమినగర్‌లోని శ్రీ సాయి ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ మల్టీ ఎయిడెడ్ కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ ఆసిఫ్‌ఖాన్, గౌరవ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అమర్, సలహాదారులుగా బీ రాజయ్య, ఉపాధ్యాక్షులు బీ ఓదెలు, ఎస్ కృష్ణ, కోశాధికారి వీ సాంబమూర్తి, సంయుక్త కార్యదర్శు లుగా జీనారాయణరావు, కే ఎల్లయ్య లను ఎన్నుకున్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

కమాన్‌పూర్, మే 21: మండల కేంద్రానికి చెందిన కల్వల సతీశ్ అనే నిరుపేద యువకుడికి హెల్పింగ్ హ్యాండ్స్ రూ. 21 వేల ఆర్థిక సాయంతో మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో టీ స్టాల్ ఏర్పాటు చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. సతీశ్ పరిస్థితిని గమనించిన హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్‌తో పాటు ఆసం శ్రీకాంత్ సదరు యువకుడికి ఆర్థిక సాయం అందించారు. గదిని అద్దెకు తీసుకోవడంతో పాటు టీ క్యాబిన్‌ను కొనుగోలు చేసి ఇచ్చారు. లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి టీ స్టాల్‌ను ప్రారంభించారు. లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మెడగోని విజయ్, చదువు వెంకట్ రెడ్డి, సూర భాస్కర్, లనవేన లక్ష్మిరాజం, గీసగోని శ్రీనివాస్, రెడ్డి చైతన్య, బుర్ర శ్రీనివాస్, మల్యాల విజయ్, మల్యాల నరేష్, మల్యాల మహేష్, పొన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.